2023, ఆగష్టు నెల సంచిక

# తమసోమా జ్యోతిర్గమయా...

....చీకటి నుంచి వెలుగులోనికి

Monthly Magazine of Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital, Rekurthi, Karimnagar సంపుటి: 1 సంచిక: 8

Published by Lion Konda Venu Murthy pmjf, Chairman

Technical Support by Lion Galipelli Venkat, LC Karimnagar Manair

**సర్వేంద్రియానాం నయనం ప్రధానం**

www.ruraleye.org

## చైర్మెన్ గారి సందేశం



### ప్రియమైన లయన్ మిత్రులకు నమస్కారం

ఆగష్టు మాసం అనగానే స్వాతంత్రోత్సవ వేడుకలు గుర్తుకు వస్తాయి. మన హాస్పిటల్‌లో లయన్స్ సభ్యులు మరియు ఆసుపత్రి సిబ్బందితో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ జరుపుకున్నాము.

ఈ మాసం నుండి స్కూల్ పిల్లలకు కంటి పరీక్షలు ప్రారంభించాము. ఆసుపత్రిపై తీసిన వీడియో ఫేస్‌బుక్ ద్వారా మరియు ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి పోస్ట్ చేయడం జరిగింది. ఈ మాసం నుండి బల్క్ SMSల ద్వారా ఆసుపత్రిలో లభ్యమవుతున్న సేవల గురించి ప్రజలకు తెలుపుతున్నాము. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్ గారు మన ఆసుపత్రిని సందర్శించారు. శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ శ్రీ సంకసాల మల్లేష్ గారు కూడా ఆసుపత్రిని సందర్శించారు.

మీ

**(లయన్ కొండా వేణు మూర్తి)**

చైర్మన్- లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్,

డా. భాస్కర్ మాఢెకర్ ఉదార కంటి ఆసుపత్రి, రేకుర్తి.

Email: kvm5678@gmail.com

Mobile: 63097 20222

*Dear Chairman PDG Konda Venu Murthy,*

*Greetings!*



*I am so pleased to see the performance report of the Lions Club of Karimnagar eye hospital.*

*Wonderful Performance. Thank You.*

*Regards,*

*Vijay Kumar Raju*

*Trustee & Secretary,*

*Lions Clubs International Foundation*

# ప్రత్యేక నేత్ర సేవలు మరియు నిపుణులైన డాక్టర్ల సందర్శన సమయాలు

గ్లకోమా, డయాబెటీస్ రెటినోపతి మరియు మెల్లకన్నులకు సంబంధించిన నిర్ధారణ మరియు చికిత్సల కొరకు ప్రత్యేక నిపుణులైన వైద్యులు ఈ కింద తెలిపిన రోజులలో మన లయన్స్ ఉదార కంటి ఆసుపత్రిలో అందుబాటులో ఉంటారు.

## సెప్టెంబర్ నెలలో విజిటింగ్ డాక్టర్ల తేదీలు

| | | |
|---|---|---|
| గ్లాకోమా సేవలు | డా. బచ్చు సింధు | 14 సెప్టెంబర్, 2023 |
| డయాబెటీస్ రెటీనా సేవలు | డా. పావని రెడ్డి | 21 సెప్టెంబర్, 2023 |

## అక్టోబర్ నెలలో విజిటింగ్ డాక్టర్ల తేదీలు

| | | |
|---|---|---|
| మెల్లకన్ను సేవలు | డా. తులసి ప్రియ | 9 అక్టోబర్, 2023 |

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్స వేడుకలను లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాఢెకర్ చారిటెబుల్ నేత్ర వైద్యశాలలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఆసుపత్రి చైర్మెన్ లయన్ కొండ వేణుమూర్తి గారు జాతీయపతాకావిష్కరణ చేశారు, అనంతరం జాతీయగీతం ఆలపించారు.

ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ట్రస్టు సభ్యులు, కోశాధికారి, క్లబ్ PSTలు, సీనియర్ సభ్యులు, ఆసుపత్రి డాక్టర్లు మరియు సిబ్బంది ఆనందంగా పాల్గొన్నారు.













# వాహన పార్కింగ్ స్థలం ప్రారంభం

ఆగష్టు 15న కీ.శే. లయన్ మ్యాడమ్ సత్యనారాయణ గారి జ్ఞాపకార్థం ఆసుపత్రి ఆవరణలోని వాహన పార్కింగ్ ప్రాంతంలో వాహనదారుల సౌలభ్యం కోసం నిర్మించిన ఫ్లోరింగ్‌ను వారి కుమారులు లయన్ మ్యాడమ్ శివకాంత్ మరియు లయన్ మ్యాడమ్ సాయికాంత్ గారిచే ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా చైర్మెన్ కొండా వేణుమూర్తి గారు వారిని అభినందించడంతో పాటు కృతజ్ఞతలు తెలియజేశారు.






# నేత్రజ్యోతి

## .....కంటి చూపును బహుమతిగా ఇవ్వండి

మేము చేస్తున్న నేత్ర యజ్ఞంలో భాగంగా సేవా భావం కలిగిన మిత్రులందరిని భాగస్వామ్యం చేయాలనే తలంపుతో నేత్రజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు కేవలం రెండు వేల రూపాయలు చెల్లించినట్లయితే వారి పేరుమీద కానీ లేదా వారు సూచించిన వారి పేరు మీద కానీ ఒక నిరుపేదకు ఒక IOL సర్జరీ చేయడం జరుగుతుంది. ఇలా ఎంతమందికైనా రెండువేల చొప్పున ఇచ్చి పేదవారికి కంటి చూపును బహుమతిగా ఇవ్వండి. ఒక అంధుడికి చూపు ప్రసాదించడం కన్నా గొప్ప దానం ఇంకేముంటుంది.

మీయొక్క పుట్టినరోజు, పెళ్లిరోజు లేదా మీ పిల్లల




పుట్టినరోజు సందర్భంగా మీరు రెండు వేలు విరాలమిచ్చి ఒక పేదవాడికి చూపును బహుమతిగా ఇవ్వండి.

# రేకుర్తి ఆసుపత్రిని సందర్శించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్

ఆగష్టు 22వ తేదీ రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్ గారు వారి సతీమణి రేకుర్తిలోని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డా. భాస్కర్ మాఢెకర్ ఉదార నేత్ర వైద్యశాలను సందర్శించడం జరిగినది. ఎస్పీ శ్రీ అఖిల్ మహాజన్ గారికి ఆసుపత్రి పనితీరును, ఆసుపత్రిలో లభించే సేవలు అత్యాధునిక పరికరాలను మరియు ఆధునిక చికిత్సా విధానము, పేదలకు ఈ ఆసుపత్రి ద్వారా అందిస్తున్న ఉచిత నేత్ర వైద్యమును గూర్చి వివరించడం జరిగినది.

ఈ సందర్భంగా ఎస్పీ మహాజన్ గారు మాట్లాడుతూ ఆసుపత్రి సేవలను కొనియాడారు. పేద ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళి వారికి నేత్ర పరీక్షలు నిర్వహించడం అలాగే వారికి పూర్తి ఉచిత వైద్య చికిత్స అందించి చూపు ప్రసాదించడం పట్ల వారు ఆసుపత్రి యజమాన్యాన్ని ఎంతో అభినందించారు.













# రేకుర్తి ఆసుపత్రిని సందర్శించిన శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్



ఆగష్టు 30వ తేదీన ఉదయం శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ శ్రీ శంకసాల మల్లేష్ గారు సతీసమేతంగా లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ భాస్కర్ మాఢేకర్ ఉదార నేత్ర వైద్యశాలను సందర్శించారు మరియు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఆ తరువాత ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని సందర్శించి ఆసుపత్రి చేస్తున్న సేవలను



కొనియాడారు. ఆసుపత్రిలో ప్రారంభించిన నూతన విభాగాలైన మెల్లకన్ను, రెటీన మరియు గ్లాకోమా గురించి ఆయా పరీక్ష పరికరాలను చూసి సంతోషపడ్డారు మరియు నేత్ర జ్యోతి పథకానికి ఆర్థిక సహాయం అందించారు మరియు యూనివర్సిటీలోని NSS టీమ్ ద్వారాకాని మరేవిధంగానైనా ట్రీ ప్లాంటేషన్ గురించి కృషి చేస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండ వేణుమూర్తి గారు ఆసుపత్రి మొత్తం చూపించారు. ట్రస్ట్ సభ్యుడు కోల అన్నారెడ్డి మరియు యూనివర్సిటీ రిజిస్ట్రార్, అధికారులు యం. వరప్రసాద్, ఫైనాన్స్ ఆఫీసర్ రవీందర్ మరియు సూపరింటెండెంట్ హరికిషన్ గారు పాల్గొన్నారు.

# కరీంనగర్ పట్టణంలోని వివిద ప్రభుత్వ పాఠశాలలలో నేత్ర శిభిరాలు



**గుండోజు లక్ష్మయ్య**
రీజియన్ చైర్మన్

కరీంనగర్ నగరంలోని పేద విద్యార్థులకు దృష్టిలోపం గుర్తించి భవిష్యత్తులో వారు అందత్వం బారిన పడకుండా చేయాలనే సదుద్దేశ్యంతో కరీంనగర్‌లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలలో రీజియన్ చైర్‌పర్సన్ లయన్ గుండోజు లక్ష్మయ్య గారి సహకారంతో ప్రతినెల క్యాంపులు నిర్వహిస్తున్నాము. అందులో భాగంగా ఆగష్టులో 7 క్యాంపులు నిర్వహించడం జరిగినది.

ఈ క్యాంపుల ద్వారా సుమారు 807 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగినది. అందులో 121 మంది విద్యార్థులకు దృష్టి లోపం గుర్తించడం జరిగినది.

**ఆగష్టు 9న** దుర్గమ్మగడ్డలోని ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియంలో క్యాంపు నిర్వహించి 105 మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహించగా అందులో 11 మందికి దృష్టి లోపం గుర్తించడం జరిగినది.





**ఆగష్టు 10న** దుర్గమ్మగడ్డలోని ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో క్యాంపు నిర్వహించి 71 మంది విద్యార్థులకు పరీక్ష నిర్వహించగా అందులో 25 మంది విద్యార్థులకు దృష్టి లోపం గుర్తించడం జరిగినది.



# కరీంనగర్ పట్టణంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలలో నేత్ర శిబిరాలు

**ఆగష్టు 10** రోజున డాక్టర్స్ వీధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నేత్ర వైద్య క్యాంపు నిర్వహించి 38 విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించగా 5 మంది విద్యార్థులకు దృష్టి లోపం గుర్తించడం జరిగినది.

**ఆగష్టు 18 మరియు 22** రోజున సుభాష్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు క్యాంపులు నిర్వహించి 268 విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించగా 39 మంది విద్యార్థులకు దృష్టి లోపం గుర్తించడం జరిగినది.

**ఆగష్టు 21 మరియు 22** రోజున సుభాష్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెండు క్యాంపులు నిర్వహించి 147 విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించగా ఇద్దరు విద్యార్థులకు దృష్టి లోపం గుర్తించడం జరిగినది.

**ఆగష్టు 23 మరియు 24** రోజున డాక్టర్స్ వీధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు క్యాంపులు నిర్వహించి 178 విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించగా 39 మంది విద్యార్థులకు దృష్టి లోపం గుర్తించడం జరిగినది.




**తేది 25-8-2023న** లయన్స్ క్లబ్ కరీంనగర్ మంకమ్మతోట ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యులచే ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలికలు డాక్టర్స్ స్ట్రీట్‌లో 106 మంది విద్యార్థినిలకు కంటి పరీక్షలు చేయగా అందులో 26 మందికి దృష్టి లోపం వున్నదని గుర్తించి వారిని కంటి ఆసుపత్రికి రావలసినగా సూచించనైనది. ఈ కార్యక్రమంలో రీజియన్ ఛైర్మన్ లయన్ గుండోజు లక్ష్మయ్య mjf, సంయుక్త కార్యదర్శి లయన్ శంకరయ్య, గ్రీటింగ్స్ కమిటీ చైర్మన్ లయన్ అంబటి రవీందర్ రాజు గార్లు పాల్గొన్నారు

# అవుట్ రీచ్ క్యాంపుల సమాచారం



**తేదీ 3-8-2023 గురువారం** రోజున పెగడపల్లి జెడ్పిటిసి సభ్యులు శ్రీ రాజేందర్ రావు గారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ చారిటబుల్ ఐ హాస్పిటల్ గౌరవ చైర్మన్ కొండ వేణుమూర్తి గారు మరియు వైస్ చైర్మన్ చిదుర సురేష్ గారి సహకారంతో పెగడపల్లి మండలంలోని ఎల్లాపూర్ గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ శిబిరంలో దాదాపు 55 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 21 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉన్నదని గుర్తించి వారిని లయన్స్ క్లబ్ వారి బస్సులో రేకుర్తికి తీసుకపోవడం జరిగింది. వీరందరికీ ఉచిత కంటి ఆపరేషన్, ఉచితంగా మందులు, ఉచిత భోజన రవాణా వసతి కల్పించబడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అందరూ శ్రీ రాజేందర్ రావు గారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.





# అవుట్ రీచ్ క్యాంపుల సమాచారం




**తేదీ 4-8-2023 శుక్రవారం** రోజున చొప్పదండి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిభిరం నిర్వహించడం జరిగినది. సుమారు 200 మందికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ PSTలు మరియు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



**తేదీ 10-8-2023 గురువారం** గురువారం రోజున మల్యాల గ్రామంలో సర్పంచ్ మరియు గ్రామస్తుల సహకారంతో నేత్రవైద్య శిభిరం నిర్వహించి 150 మందికి పరీక్షలు నిర్వహించాము. ఈ కార్యక్రమంలో సర్పంచి వార్డుసభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



**తేదీ 11-8-2023 శుక్రవారం** రోజున ఇల్లంతకుంట గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇల్లంతకుంట ఆధ్వర్యంలో నేత్రవైద్య శిభిరం నిర్వహించి 120 మందికి పరీక్షలు నిర్వహించాము. ఈ కార్యక్రమంలో క్లబ్ PSTలతో పాటు సర్పంచి, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

**తేదీ 17-8-2023 గురువారం** రోజున మల్లాపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మల్లాపూర్ అధ్వర్యంలో నేత్ర వైద్య శిభిరం నిర్వహించాము. ఈ శిభిరంలో 125 మందికి పరీక్షలు నిర్వహించి నేత్ర సమస్యలున్న వారిని రేకుర్తి ఆసుపత్రికి తీసుకువచ్చి ఉచిత వైద్యం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్లబ్ PSTలు, ఇతరులు పాల్గొన్నారు.



**తేదీ 18-8-2023** రామగుండం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు లక్ష్మీపురంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపలి విజన్ కేర్ సహకారంతో అప్తాల్మిక్ అధికారి లయన్ అబ్దుల్ వసి, 65 మంది విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారని వారిలో ఇద్దరికి కంటి చూపు సరిగా లేదని నిర్ధారించారని లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి అధ్యక్షులు లయన్ సందినేని గోపాల్‌రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లయన్ రవి, పాస్ట్ రీజియన్ ఛైర్మన్ లయన్ తంగెడ రమణారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్ లయన్ పూదరి దత్తాగౌడ్ పర్యవేక్షించారు.

# 31 మందికి ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్సలు విజయవంతం...

**తేదీ 24-8-2023**

మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట్ మండలంలోని పలు గ్రామాల నుంచి లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి విజన్ కేర్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు అఫ్తాల్మిక్ అధికారి లయన్ సయ్యద్ ఇలియాజ్ సహకారంతో 35 మందిని ఉచిత కంటి శుక్లం శస్త్ర చికిత్సల కోసం లయన్స్ రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్‌కు మంగళవారం రోజున తరలించామని వారిలో 31 మందికి కంటి శస్త్ర చికిత్సలు విజయవంతమయ్యాయని వారిని వారి నివాస గృహాలకు గురువారం రోజున తరలించామని అధ్యక్షులు లయన్ మదర్ ఖాన్ తెలిపారు. వీరికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పించామన్నారు. ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు




సహకరిస్తున్న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320జి ఛార్టర్డ్ గవర్నర్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ ఛైర్మన్ లయన్ చిదుర సురేష్ గారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఛార్టర్డ్ ప్రెసిడెంట్ మరియు విజన్ కేర్ ఆక్టివిటీస్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్ లయన్ పూదరి దత్తాగౌడ్ పర్యవేక్షించారు. కార్యదర్శి లయన్ షాకీర్, కోశాధికారి లయన్ అబ్దుల్ వసి అభినందించారు.

# లయన్స్ క్లబ్ అఫ్ కోరుట్ల కోటి నవదుర్గ అధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం..




**తేదీ 28-8-2023** రోజున మహిళా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ మంచాల జగన్ గారి సహాయ సహకారాలతో రేకుర్తి కంటి ఆసుపత్రి చైర్మన్, వైస్ చైర్మన్‌లు అయిన లయన్ కొండా వేణు మూర్తి మరియు లయన్ చిదుర సురేష్ గారల సహాకారంతో రేకుర్తి వైద్యులచే మారుమూల గ్రామమైన ఈదుల లింగంపేట్, భీమారం మండలంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.

ఇట్టి క్యాంప్‌లో 75 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో ఆపరేషన్ అవసరమైన 35 మందిని గుర్తించి వారికి కాటరాక్ట్ సర్జరీ చేయుటకు రేకుర్తి హాస్పిటల్‌కు క్లబ్ స్వంత బస్సులో తీసుకువెళ్ళడం జరిగింది.

ఇట్టి కార్యక్రమాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ వంగా వెంకటేశం గారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో కూడా లయన్స్ క్లబ్ సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని అభినందించారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వనపర్తి రమ్య, కుందారపు ప్రేమలత, కోశాధికారి కొండబత్తిని రాధిక, జిల్లా కో ఆర్డినేటర్ మంచాల జగన్ గారు, స్థానిక ఎంపీటీసీ దొంతి శ్రీనివాస్, కార్యదర్శి కట్కం పుష్పలత, ఉప సర్పంచ్ ఎల్లాల గంగారెడ్డి, కారోబార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే తను పుట్టి పెరిగిన ఊరు ఈదుల లింగంపేట్ గ్రామంలో లయన్ మంచాల జగన్ గారు మరియు వారి శ్రీమతి లయన్ మంచాల రోజా రమణి దంపతులు కలసి స్థానిక ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ కు పాఠశాల విద్యార్థుల అవసరాల దృష్ట్యా సుమారు 12 వేల రూపాయల విలువ గల ఒక ప్రింటర్ బహూకరించారు.

ఇట్టి కార్యక్రమంలో మహిళా లయన్స్ క్లబ్ నాయకుల తో పాటుగా లయన్స్ క్లబ్ ఆఫ్ కొరట్ల అధ్యక్ష కార్యదర్శులు వనపర్తి చంద్ర మోహన్, కుందారపు మహేందర్, కోశాధికారి కొండబత్తిని కృష్ణ ప్రసాద్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన క్యాంపు ద్వారా ఒకే రోజు 96 మందికి కంటి ఆపరేషన్లు





ఆగస్టు 17 రోజున మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని మల్లాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ అన్నారు. రేకుర్తి కంటి వైద్య నిపుణులు 210 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 96 మందిని ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించడం జరిగిందనీ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెట్పల్లి డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని అన్నారు. కంటి చూపు లేని వారికి కంటిచూపు ప్రసాదించడం ప్రకృతిలో గొప్ప వరమని కొనియాడారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా ఇప్పటివరకు 1100 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించామని అన్నారు, మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం బస్ షెల్టర్ నిర్మాణం కూడా త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. ఇంకా దాతల సహాయంతో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో సేవా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, MPP సరోజన, ZPTC శ్రీనివాస్ రెడ్డి , జోన్ చైర్మన్ లయన్ గంగుల మురళి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు కనుక సంజీవ్, తహసిల్దార్ లకావత్ వీర్ సింగ్, ఎంపీడీవో జగదీష్, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి వాహిని రావు, మల్లాపూర్ 143 ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రమేష్, రీజినల్ సెక్రెటరీ రుద్ర రాంప్రసాద్, కార్యదర్శి తోటరాజిరెడ్డి, కోశాధికారి ఎర్రి జైపాల్ రెడ్డి, ఎంపీటీసీ ఆకుతోట రాజేష్, కాటిపల్లి ఆదిరెడ్డి, దేవ మల్లయ్య, ఈ కంటి వైద్య శిబిరానికి సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులు క్యాథం సురేష్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మోర సతీష్, మహమ్మద్ రఫీ, భూక్య గోవింద నాయక్, ఏనుగు రామిరెడ్డి, సంఘు గంగరాజం, పుప్పాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.






# లయన్స్ క్లబ్ మిత్రులకు ముఖ్య వినతి

మీరు ఎంతో శ్రమకోర్చి, మీ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి పేద ప్రజల కొరకు చేస్తున్న సేవ అభినందనీయం. మీయొక్క సేవకు తగిన ప్రాచుర్యం తేవాలనే తలంపుతోనే ఈ పత్రిక ప్రచురిస్తున్నాము.

కాబట్టి దయచేసి మీరు నిర్వహించే నేత్ర వైద్య శిభిరాల యొక్క సమాచారం, అనగా నేత్ర వైద్య శిభిరం ఎక్కడ నిర్వహించినది, పాల్గొన్న లయన్స్ అధికారులు, సభ్యులు మరియు ఇతర గ్రామ అధికారుల పేర్లతో పాటు ఎంత మందికి పరీక్షలు నిర్వహించారు మరియు శస్త్ర చికిత్స ఎంతమందికి చేయించారు, మొదలగు వివరాలు మరియు కనీసం రెండు ముఖ్యమైన ఫోటోలు మీ క్లబ్ బ్యానరు కనిపించేవిధంగా తీసుకొని మా ఈమెయిల్‌కు లేదా వాట్సప్ ద్వారా పంపించండి.

**Email: kvm5678@gmail.com**

**వాట్సప్ నంబరు: 63097 20222**

**www.ruraleye.org**

## Lions Club of Karimnagar Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital

## AUGUST PERFORMANCE

- Total Outreach Camps Conducted - 27
- Total OP saw - 2400
- Total Surgeries - 1141
- Free Operations - 553
- Paying Operations - 588
- Retina OP - 67
- OCTs - 36
- Injections - 6
- Green Laser - 11
- Glaucoma OP - 40
- Glaucoma VFA - 17
- Glaucoma YAG Laser - 4
- Squint- OP - 19

**School Camps**

- 6 School Visited
- 807 Students Screened
- 121 Students Found Vision Errors

**Konda Venu Murthy**
Chairman

# కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాఢేకర్ ఉదార కంటి ఆసుపత్రి, రేకుర్తి

- మా హాస్పిటల్ గత 35 సంవత్సరాల నుండి కంటి సంరక్షణ మరియు కంటి శుక్లం సమస్యలను తగ్గించడంలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తోంది
- అన్ని ఫాకోఎమల్సిఫికేషన్ శస్త్ర చికిత్సలు కేవలం నామమాత్రపు రేటుతో అత్యాధునికమైన కంటి సంరక్షణను అందిస్తోంది.
- ప్రతి నెల క్రమం తప్పకుండా SICS శస్త్రచికిత్సలు చేస్తున్నాము.
- వారానికి నాలుగుసార్లు ప్రజల వద్దకు వెళ్ళి క్యాంపులను నిర్వహిస్తున్నాము.
- నేత్ర శిభిరాలలో మాత్రమే కాకుండా వారానికి 2 రోజులు ఉచిత వాక్ ఇన్ శస్త్రచికిత్సలు చేస్తున్నాము.
- డయాబెటీస్ రెటీనోపతి, గ్లకోమ మరియు మెల్లకన్ను సమస్యలకు మేము చికిత్స చేస్తున్నాము.
- ఇన్ పేషెంట్లకు సరిపడా మొత్తం 100 పడకలు అందుబాటులో ఉన్నాయి.
- మొత్తం ఆపరేషన్ థియేటర్లు 8 మరియు 9 OT టేబుల్స్ అందుబాటులో ఉన్నాయి.
- మొత్తం వైద్యులు 6
- మొత్తం సిబ్బంది 55
- ISO 9001 సర్టిఫికెట్ పొందడం జరిగినది
- ISO 9001 గ్రీన్ సర్టిఫికేట్ పొందడం జరిగినది
- రోగులను రవాణా చేయడానికి 2 బస్సులు ఉన్నాయి
- ఆసుపత్రి 3 ఎకరాల్లో విస్తరించి ఉంది
- ఆసుపత్రికి ఇచ్చే విరాళాలు ఇన్‌కమ్‌టాక్స్ 80G నుండి మినహాయించబడ్డాయి.

# Do's - చేయవలసినవి

1. Follow medicine as advised by the Doctor.
   డాక్టర్ సూచించిన విధంగా మందులు వాడవలెను.
2. Bring all the prescribed medicines and discharge card every time you come to Hospital.
   మీకు ఇచ్చిన చీటీని మరియు డిశ్చార్జ్ కార్డును ఆసుపత్రికి వచ్చిన ప్రతిసారి తీసుకొని రావలెను.
3. Wash your hands properly and instill one drop of the prescribed medicine.
   చేతులు శుభ్రంగా కడిగి, రోగికి వ్రాసి ఇచ్చిన కంటి చుక్కల మందును ఒక చుక్క మాత్రమే కంటిలో వేయండి.
4. Give a gap of 10-15 minutes between two different eye drops.
   రెండు రకాల చుక్కల మందుల మధ్యన కనీసం 10-15 నిమిషాల వ్యవధి ఇవ్వండి.
5. Use goggles to avoid discomfort from glare and dust for one month.
   కాంతి లేదా వెలుతురు నుండి, దుమ్ము నుండి కంటిని కాపాడడానికి నల్ల అద్దాలు ఒక నెలవరకు వాడండి.
6. You can take your normal diet.
   మీరు ఎప్పటిలాగానే రోజు తినే ఆహారం తీసుకోవచ్చు.
7. You can watch TV/Read/Write.
   మీరు టీవీ చూడడం, చదవడం వ్రాయడం చేయవచ్చు.
8. You can brush and shave. Take care to avoid entry of water into eyes.
   మీ కంటి లోనికి నీరు పోకుండా షేవింగ్ చేసుకోవడం, పళ్ళు తోముకోవడం చేయవచ్చు.

# Don'ts - చేయకూడనివి

1. Do not discontinue medication for any reason.
   ఏ కారణం చేతనైనా కంటి చుక్కల మందు కాని మాత్రలు కాని వేసుకోవడం ఆపకూడదు.
2. Do not rub your eyes. Do not touch the eye with anything like hand kerchief, cloth or tissue paper.
   మీ కంటిని రుద్దటం, కళ్ళు తుడవడానికి చేతి రుమాలు, బట్ట, టిష్యూ పేపర్ లాంటివి వాడటం చేయకూడదు.
3. Do not neglect any general acute infections like Cold, Cough. Consult your doctor immediately.
   జలుబు, దగ్గు, మొదలగు తీవ్రమైన అంటూ వ్యాధులు ఉన్నట్లయితే మీ డాక్టరు వద్దకు వెళ్లడంలో అశ్రద్ధ చేయకండి.
4. Do not lift heavy things in the first week after Surgery.
   కంటి ఆపరేషన్ అయిన తర్వాత మొదటి వారంలో ఎలాంటి బరువులు ఎత్తకూడదు.
5. Do not take head bath for 2 weeks. Do not splash water to wash your eyes for two weeks.
   కంటి ఆపరేషన్ అయిన తర్వాత రెండు వారాల పాటు తల స్నానం చేయకూడదు. కళ్లలోకి నీరు పోకుండా చూసుకోవాలి.
6. Avoid chewing tobacco / Betelnuts etc., Smoking & Drinking Alcohol for one month.
   ఒక నెల వరకు పొగాకు, జర్దా మరియు వాటి ఉత్పత్తులు, వక్కలు నమలడం, పొగ త్రాగడం, మద్యపానం లాంటివి చేయకూడదు.
7. Do not put the eye drops in the other eye prescribed for the operated eye.
   ఆపరేషన్ చేసిన కంటి కొరకు వ్రాసిన చుక్కల మందు ఆపరేషన్ చేయని కంట్లో వేయకూడదు.